ఘనంగా బీపీ మండల్ జయంతి

విశాలాంధ్ర-మార్కాపురం : బలహీన వర్గాల ఉద్యమ నేత బిపి మండల్ జయంతి వేడుకలు శుక్రవారం స్థానిక బీసీ భవన్‌లో జరిగాయి. బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిఎల్‌పి యాదవ్ ఆధ్వర్యంలో బీపీ మండల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిఎల్‌పి మాట్లాడుతూ దేశంలో సగానికి పైగా జనాభాలో బీసీలు ఉన్నారని అన్నారు. అయితే రాజకీయంగా ఇప్పటికీ అణగారిన వర్గాలుగా మిగిలి పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. కావున బీసీ జనాభాకు ప్రాతిపదికన చట్ట సభల్లో 50శాతానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు రిజర్వేషన్లకు సంబంధించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసిన ఘనత బిపి మండల్ కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి రంగస్వామి గౌడ్, టిపి వెంకటేశ్వర్లు, బుర్రి వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

పాల డైరీ కేంద్రాన్ని ప్రారంభించిన ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని నంద్యాల-ఒంగోలు రోడ్డులో టీడీపీ అభిమాని బారెడ్డి పోలిరెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన సంఘం పాల డైరీ కేంద్రాన్ని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సంఘం పాల డైరీకి మంచి పేరుతో పాటు, ఆర్థికలాభాలు రావాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్మికుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : స్వచ్ఛభారత్ కార్మికుల లోగడ బకాయి జీతాలు వెంటనే విడుదల చేయాలని కార్మికులు శుక్రవారం మండల కేంద్రమైన తాళ్లూరులోని ఎంపీడీవో కార్యాలయం ఎదురు ధర్నా నిర్వహించారు. కార్మిక సంఘాల మద్దతుతో స్వచ్ఛభారత్ కార్మికులకు గత 10-15 నెలల నుండి రావలసిన జీతాల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, స్వచ్ఛ భారత్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని నినాదాలు చేస్తూ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఎస్ఓ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మిక నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

మొక్కజొన్న సాగుపై రైతుల ఆసక్తి

విశాలాంధ్ర-తాళ్లూరు : నేటి ప్రతికూల వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు మొక్కజొన్న సాగు వైపు ఆసక్తి చూపుతున్నారని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరు, కొర్రపాటి వారి పాలెం గ్రామాలలో క్షేత్ర పర్యటన నిర్వహించి శుక్రవారం ఆయన మొక్కజొన్న రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ నేడు 90 రోజులలో పంట చేతికందే స్వల్పకాలిక పంట రకాలు అందుబాటులో ఉన్నాయని, దానితో పాటు సంకరజాతి మొక్కజొన్న కూడా అందుబాటులో ఉన్నదని ఆయన తెలిపారు. తీపి మొక్కజొన్న, పేలాల మొక్కజొన్న, బేబీ కార్న్, పశుగ్రాసం కొరకు వేసే మొక్కజొన్న తదితర పలు రకాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. మొక్కజొన్న మొక్క మొక్కకు మధ్య ఇరవై సెంటీమీటర్ల దూరం ఉండేటట్లు విత్తనాలు వేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. అధిక నీరు, వర్షం కురిసిన సమయంలో నీటిని తొలగించే ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఫోసర్తాన్ జోడియో అనే మందుతో విత్తన శుద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు నాగరాజు నాయక్, వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

ఆనంద ఆశ్రమంలో వరలక్ష్మీ వ్రతం

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి ఆధ్వర్యంలో మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతం జరిగింది. చుట్టు పక్కల గ్రామాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గణపతి పూజ, లక్ష్మీ పూజలు, కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు చేసి సామూహిక హారతులిచ్చారు. తదనంతరం వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు అందించి అన్నదానం చేశారు.

ఓబీసీల ఆశాజ్యోతి బీపీ మండల్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఓబీసీల జీవితాలలో వెలుగులు నింపిన దార్శనికుడు బి.పి. మండల్ అని ఓ.బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు జి. వీరభద్రాచారి కొనియాడారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఆ మహానుభావుని 105వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన నేతృత్వంలో ఏర్పడ్డ మండల్ కమీషన్ సిఫారసులతో ఓబిసిలకు రిజర్వేషన్లు సంక్రమించాయని వీర భద్రాచారి తెలిపారు. బీసీల భవిష్యత్తుకు దిక్సూచి బిందేశ్వరి ప్రసాద్ మండల్ అని ఆయన చేసిన సిఫారసులు ప్రభుత్వాలు యధాతథంగా అమలు చేయడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఎం.రాఘవరావు, ప్రసాద్, మోహనరావు, జకరయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

26,27న ఎంపీ మాగుంట పర్యటన

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి ఈ నెల 26,27 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నట్లు తమ కార్యాలయ మేనేజర్ మాగుంట సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 26వ తేది సాయంత్రం 5 గంటలకు ఒంగోలులో రాంనగర్‌లోని తమ కార్యా లయానికి రానున్నారని అనంతరం నగరంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలకు హాజరవుతారని, 27వ తేది ఉదయం 8 గంటల నుంచి ప్రజలకు అందుబాటులో ఉండి అనంతరం గిద్దలూరు నియోజకవర్గంలోని కొమరోలులో జరిగే కార్యక్రమానికి హాజరవుతారని సాయంత్రం 4 గంటలకు ఒంగోలులో అందుబాటులో ఉంటారని తెలిపారు.

పోలవరం, ప్రత్యేక హోదా సాధనలో జగన్ వైఫల్యం

- వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి సీఎం మాట నిలబెట్టుకోవాలి
- కనిగిరిలో నిమ్జ్, ట్రిబుల్ ఐటీ పనులు ప్రారంభించాలి
- 29న కనిగిరిలో 'రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి'
- ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయండి
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్

విశాలాంధ్ర-కనిగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తాగునీరు, సాగునీరు అందించే పోలవరం ప్రాజెక్టు 2020 జూన్‌లో పూర్తి చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 2025లో పూర్తి చేస్తాం అంటున్నారని దీంతో పాటుగా 25 పార్లమెంటు సభ్యులు ఉంటే కేంద్ర మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి వాటి సాధనలో వైఫల్యం చెందారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్ అన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు అమ్మకానికి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలని పిలుపు నిచ్చారు. శుక్రవారం దర్శి చెంచయ్య భవన్లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రకాశం జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలన్నారు. సాగర్ కుడి కాలువ రెండవ దశ పనులు చేపడితే కనిగిరి నియోజక వర్గానికి శాశ్విత సాగు,త్రాగు నీటి సమస్య పరిష్కారము కొరకు కురిచేడు వద్ద నుండి ఉదయగిరి వరకు 59 కిలో మీటర్లు పొడిగించాలని, నికర జలాల్లో వాట ఉందని 6 లక్షల ఏకరాలకు సాగర్ జలాలను అందించాలన్న నిపుణుల నివేదికలు ఉన్నాయన్నారు. దొనకొండ పారిశ్రామిక కారిడార్‌కు నిధులు కేటాయించాలి, మౌలిక వసతులు కల్పించాలి, రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలి యువతకు ఉపాధి అవకాశలు కల్పించాలి. కనిగిరిలో నిమ్జ్ (జాతీయ ఉత్పత్తులు, పెట్టుబడులకేంద్రం)ను త్వరగా ప్రారంభించెందుకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలన్నారు. కనిగిరి నియోజకవర్గంలో ప్రకటించిన ట్రిబుల్ ఐటీ పనులు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కనిగిరి నియోజకవర్గంలో నిమ్మ, బత్తాయి తోటలు అధికంగా ఉన్నాయి రైతులకు గిట్టుబాటు ధరలు లేక నిల్వ చేసుకొనే వసతి లేదు కనుక వ్యవసాయ కూలీలు, నిరోద్యోగ యువకులకు ఉపాధి కొరకు జూస్ పరిశ్రమను ఏర్పాటు చేయాలి ఉపాధి చూపాలని కోరారు. కనిగిరిలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో వంద పడకలు ఏర్పాటు చేయాలని, ప్రసూతి డాక్టర్లను పెంచాలని, సిబ్బందిని పెంచాలని, మత్తు డాక్టర్‌ను వేయాలని, కిడ్నీ వ్యాధితో ఎక్కువ మంది ఇబ్బంది పడుతున్నారు. ఎక్కువ మందికి డయాలసిస్ చేయుటకు యూనిట్స్, సిబ్బందిని పెంచాలని మెరుగైన వైద్యము అందించాలని కోరారు. కనిగిరిలో 29వ తేదీ రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఒంగోలు బస్టాండ్ హనీఫ్ స్థూపం నుండి పామూరు బస్టాండ్ వరకు జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభ బస్సు యాత్రను సిపిఐ నాయకులు, ప్రజాసంఘాల శ్రేణులు, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, సిపిఐ సీనియర్ నాయకులు బ్యంగి సుబ్రహ్మణ్యం, ఏఐటియుసి నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, సుబ్బారావు, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన లక్ష్మక్కపల్లి గ్రామస్తులు

విశాలాంధ్ర-తర్లుపాడు : సుమారు వారం రోజుల నుండి త్రాగునీటి సమస్యతో సతమతమవుతున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులందరూ రోడ్డెక్కి ధర్నా చేస్తున్న వైనం మండలంలోని కలుజ్వలపాడు పంచాయతీలోని లక్ష్మక్క పల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి సంబంధిత అధికారులతో మాకు త్రాగునీటి సమస్య ఉంది. వెంటనే తాగునీటి సమస్యను తీర్చమని ఎన్నోసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న దాఖలు లేకపోవడంతో. గ్రామంలోని ప్రజలందరూ మూకుమ్మడిగా ఖాళీ బిందెలతో రోడ్డెక్కి ధర్నా కార్యక్రమం చేపట్టామన్నారు. దీంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించకపోతే మండల కేంద్రమైన తర్లుపాడులోని ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామ ప్రజల తాగునీటి సమస్యనుత్వరగా తీర్చేందుకు సంబంధిత కింది స్థాయి అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల కోరుతున్నారు. మహిళలు పురుషులు బిందెలతో రోడ్డుపైకి వచ్చారు.

దర్శిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ లక్ష్మారెడ్డి

విశాలాంధ్ర-దర్శి : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ప్రకాశం జిల్లా 17వ మహాసభలు సెప్టెంబర్ 7,8 తేదీలలో దర్శిలో జరుగుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక గుజ్జుల సరళ దేవి భవన్ సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ దర్శి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రామాంజి యాదవ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జిల్లా విభజన జరుగు ముందు రాష్ట్రంలో యూనివర్సిటీ లేని ఏకైక జిల్లాగా ప్రకాశం జిల్లా ఉన్నదని వివరించారు. ఏఐఎస్ఎఫ్ అనేక ఆందోళనలు పోరాటాల ఫలితంగా ప్రకాశం పంతులు పేరుమీద ఆంధ్రకేసరి యూనివర్సిటీని ప్రకటించారు నేటికీ ఆ యూనివర్సిటీ అభివృద్ధి ఏమాత్రం నోచుకోలేదు కేవలం ప్రకటనలకే పరిమితమైన యూనివర్సిటీని పక్క బిల్డింగులు నిర్మించి యూనివర్సిటీ డెవలప్ చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని పెంచాలని ఆయన కోరారు. సెప్టెంబర్ 7 8 తేదీలలో దర్శిలో ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులు తమ సహాయ సహకారాలు అందించి మహాసభలను విజయవంతం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలలో విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యోగ కార్యచరణ దర్శి లోనే రూపకల్పన జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఏసుబాబు, పీటర్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వాలని పారిశుధ్య కార్మికులు రాస్తారోకో

3వ రోజు కొనసాగిన నిరసనలు

విశాలాంధ్ర-దర్శి : పారిశుధ్య కార్మికులైన క్లాప్ మిత్రులు జిల్లా వ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోక పోవడం అన్యాయం అని, ఈ ప్రభుత్వానికి ప్రజలు, కార్మికులు తగిన సమయంలో బుద్ధి చేబుతారని సిఐటియు దరిశి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. నిరవధిక ఆందోళనలో భాగంగా శుక్రవారం 3వ రోజు ధర్నా శిభిరం నుంచి కార్మికులు, సిఐటియు నాయకులు ప్రదర్శనగా గడియారం స్థంభం వద్దకు చేరుకుని రాస్తారోకో చేసి వాహానాలను నిలుపుదల చేయడం తో ట్రాఫిక్ నిలిచి పోయింది. ఆయన మాటలు కార్మికులు గొత్తెమ్మ కొర్కెలు ఏమి కోరడం లేదని న్యాయమైన డిమాండ్స్ లైన పెండింగ్‌లో ఉన్న 10 నెలల బకాయిలు ఇవ్వాలని, మురికి కూపాలలో పనులు చేస్తున్నందున పనిముట్లు, రక్షణ పరికరాలు ఇవ్వాలని అడుగుతున్న పట్టించుకోక పోతే, కార్మికుల కుటుంబాలు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. కార్మి కులకు ఇచ్చే వేతనం నెలకు 6 వేలు అవికూడా ఇవ్వలేని స్థితిలో ముఖ్య మంత్రి, ప్రభుత్వం ఉన్నాదా అని నిలదీశారు. కార్మికులకు సిఐటియు అండగా ఉండి సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ ఆందోళనలో యూనియన్ నాయకులు మాగు లూరి దానయ్య, చవలం గంగయ్య, అలూరి ఇస్మాయిల్, చలమయ్య, గుంటు బాల గురవయ్య, కోటయ్య, రాచపూడి ఎజ్జెర్, రూతమ్మ, తిరపతమ్మ, లక్ష్మమ్మ, ఆనోక్, రామస్వామి నాయకత్వం వహించారు.

'రాష్ట్రాన్ని రక్షించండి- దేశాన్ని కాపాడండి'

- సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు

విశాలాంధ్ర-మద్దిపాడు : దేశం సుభిక్షంగా ఉండాలంటే కార్మిక, కర్షక శ్రేయస్సు మూలాధారమని, రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే పాలకులు ప్రజా సేవకులు అవ్వాలి తప్ప పాలకులు నియంతలయితే ప్రజల బానిసలుగా మిగిలిపోతారని సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు అన్నారు. మండల ప్రభుత్వ కార్యాలయాల సముదాయము నందు సిపిఐ ప్రచార జాతా- బస్సుయాత్ర ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశ రావు మాట్లాడుతూ రాష్ట్రసిపిఐ సమితి ఆదేశాల ప్రకారం ఈనెల 28వ తారీఖున ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం గ్రోత్ సెంటర్ వద్ద నుంచి సిపిఐ ప్రచార జాతా - బస్సుయాత్ర ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గుండ్లకమ్మ జలాశయం సందర్శించి అక్కడ చేపడుతున్న గేట్లు నిర్మాణము, నీటి నిల్వలు, ఖరీఫ్, రబీ వ్యవసాయ భూములకు సాగునీటి సరఫరా తదితర అంశాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఒంగోలులో రైతు సదస్సు నిర్వహించినట్లు, సాయంత్రం మార్కాపురం నందు రోడ్ షో, అనంతరం బహిరంగ సభ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సిపిఐ నాయకులు కార్యకర్తలు రైతు, ప్రజా సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరడమైనది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు టీవీ శేషయ్య, సిపిఐ నాయకులు నల్లూరి రామారావు, అంగలకుర్తి వెంకటరావు, ఈసా రామకోటయ్య, పావులూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పంట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర-పెద్దారవీడు : పెద్దారవీడు మండలంలోని టీ చెర్లోపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలోని ఎఫ్.పి.జి రైతు ఉత్పత్తిదారుల సంఘాల రైతులకు వారు సాగు చేసే పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులపై జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పీడీ మరియు జిల్లా వనరుల కేంద్రం సమన్వయ కర్త అన్నపూర్ణ రైతులు వారు సాగుచేసే పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం వలన సాగుఖర్చు తగ్గించుకొని నికర ఆదాయన్ని పెంచు కొని వ్యవసాయన్ని లాభసాటిగా చేసుకోవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు సాగుచేసే కంది,ప్రత్తి మిరప,మొదలగు పంటలను ఆశించే చీడపీడలు వాటి నివారణ గురించి రైతులకి వివరించి పంటలకు సంబంధించిన సాంకేతిక సమాచారాన్ని పుస్తక రూపంలో రైతులకు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆత్మా ఫార్మర్ ఒరింటెడ్ పథకం 2023-24 క్రింద ప్రత్తి సాగు చేసిన రైతులకి లింగాకర్షక బట్టలు పెట్టడం ద్వారా గులాబీ రంగు పురుగు ఉధృతి తగ్గించుటపై అవగాహన కల్పించేందుకు లింగాకర్షక బట్టలకు రైతులకు ఉచితంగా పంపిణీ చేసి రైతుల పొలల్లో ప్రయోగాత్మకంగా. అమర్చి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కే. బుజ్జీ బాయి, డీఆర్‌సి వ్యవసాయ అధికారిణి శేషమ్మ, చర్లపల్లి, బద్వీడు సర్పంచులు, వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

ఇంటింటా వరలక్ష్మి పూజలు, వ్రతాలు

విశాలాంధ్ర-మర్రిపూడి : శుక్రవారం వరలక్ష్మీ వ్రత సందర్భంగా మండలంలోని ప్రజలలోను లక్ష్మీ పూజలను ఘనంగా నిర్వ హించుకున్నారు. అమ్మవారి చిత్రపటానికి పూలమాలవేసి ముత్తై దువులు కుంకుమార్చన చేసి వాయినాలు ఇచ్చుకున్నారు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి కన్నుమూత

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని వెలిగండ్ల గ్రామానికి చెందిన మాజీ ఏఎంసీ చైర్మన్ పాతకోట వెంకటకృష్ణారెడ్డి (75) శుక్రవారం మృతి చెందారు ఆయనకు గుండె పోటు రావడంతో హైదరాబాదులోని కిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయనకు భార్య వెంకటరత్నమ్మ కుమార్తె సరోజిని ప్రస్తుతం జాయింట్ కలెక్టర్‌గా పని చేస్తున్నారు. ఉన్నారు కృష్ణారెడ్డి పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా బ్లాకులు సమితిలుగా ఉన్న సమయంలో బ్లాక్ అధ్యక్షుడిగా పనిచేశారు వెలిగండ్ల పంచాయతీ సర్పంచ్‌గా పనిచేశారు. ప్రస్తుతం వైకాపా నాయకుడిగా కొనసాగుతున్నారు కృష్ణారెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి ఎంపీపీ మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు వైకాపా మండల కన్వీనర్ ఎం.శంకర్‌రెడ్డి మండల పరిషత్ ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి సభ్యుడు మెట్టు వెంకటరెడ్డి బచ్చల కొరపాడు సర్పంచ్ మెట్టు రమణమ్మ పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు నివాళులర్పించారు.

విద్యుదాఘాతంతో బాలుడి మృతి



విశాలాంధ్ర-శింగరాయకొండ : మండలంలోని పెద్ద కనమళ్ల గ్రామంలో బాలకీర్తి కార్తిక్ (11) గురువారం రాత్రి బాతుగుడ్లు మిషన్ వద్ద ఫ్యాన్ వైర్‌ను సాకెట్‌లో పెట్టబోయి ప్రమాద వశాత్తూ విద్యుత్‌షాక్ తగిలి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీరాం సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి బాలుడి తండ్రి బ్రహ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నదోర్నాల ఎస్సీ పాలెంకు తాగునీటి సౌకర్యం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మార్కాపురం జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మండలంలోని చిన్న దోర్నాలలో నూతనముగా బోరు బావి తవ్వించి మోటారు ఏర్పాటు చేసి త్రాగునీటి సౌకర్యం కల్పించారు. శుక్రవారం జేఎల్ఎం వ్యవస్థాపకులు బిషప్ రెవ డాక్టర్ గుర్రం శేఖర్, బాప్టిస్ట్ చర్చి సంఘ కాపరి పాస్టర్ బొప్పూరి ప్రభుదాసు ప్రార్థనలు జరిపి సంఘస్తులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ గుర్రం శేఖర్ మాట్లాడుతూ సమాజంలో భక్తి మార్గాలను నేర్పించడం ఒక మార్గం అయితే సామాజిక అవసరాలు తీర్చటం కూడా భక్తితో కూడుకున్నదేనని వివరించారు. సాటి మనిషికి సహాయ పడటం అలవర్చు కోవాల్సిన అవసరం ప్రతి మనిషిలో కలిగిన నాడే సమాజం సంతోష సమాధానంతో ఉంటుం దన్నారు. సంఘ పెద్దలు మాట్లాడుతూ ఎలకపాటీ. దాన మయ్య చిన్న దోర్నాలలో తాగునీటి ఎద్దడి ఏర్పడి ఎస్సీ కాలనీవాసులు ఇబ్బంది పడుతున్న తరుణంలో తమ ఎస్సీ కాలనీ గ్రామ పెద్దలు అభ్యర్థించిన వెంటనే జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు గుర్రం శేఖర్ స్పందించి తాగునీటి సౌకర్యం కల్పించడం అభినందనీయమని కృతజ్ఞ తలు తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ లక్ష్మారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ అహర్నిశలు పోరాటాలు చేస్తుందని, దర్శిలో సెప్టెంబర్ 7,8వ తేదీల్లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ లక్ష్మారెడ్డి శుక్రవారం అన్నారు. గురువారం ఒకప్రకటనలో మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వ్యవస్థను నియంతృత ధోరణితో అణిచి వేస్తున్నాయని, పేదలకు ప్రభుత్వ విద్య దూరమవుతుందని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక ఇరుకు గదుల్లో ఇక్కట్లు పడుతున్నారన్నారు. జిల్లా మహాసభలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని విద్యా వ్యవస్థ పై సమర శంఖం పూరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఇఫ్రాజ్, టౌన్ కన్వీనర్ సురేష్, నాగూర్ భాషా పాల్గొన్నారు.

27న ముస్లిం ఐక్యవేదిక సమావేశం

విశాలాంధ్ర - నిజాంపట్నం : ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే ముస్లిం ఐక్యత సమావేశంలో ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ముస్లిం ఐక్యవేదిక రేపల్లె నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్ ముజీబ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని నిజాం పట్నంలో ముస్లిం పెద్దలకు ఆహ్వాన కరపత్రాలను అందజేశారు. వివిధ పార్టీల రాజకీయ నాయకులు, మాజీ-ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేలు, చైర్మన్లు, మేధావులు, సంఘ సేవకులు ఉన్నారు.

వైభవంగా వరలక్ష్మి వ్రతం

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : శ్రావణ శుక్రవారాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. శుభాలకు నెలవైన ప్రస్తుత మాసంలో శుక్రవారం ప్రాధాన్యాన్ని పురస్కరించుకొని గృహాలను మామిడి తోరణాలతో అందంగా అలంకరించుకున్నారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఒకరికొకరు ముత్తైదువులు తాంబూలాలను అందజేసుకున్నారు. అమ్మవార్లకు పసుపు కుంకుమ సమర్పించి చల్లంగా చూడాలని వేడుకున్నారు. దేవాలయాలలో సామూహిక కుంకుమ పూజా కార్యక్రమం చేపట్టారు. దేవాలయాల లో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమభిషేకం అర్చనలు చేశారు. ముండ్లమూరులోనే పోలేరమ్మ దేవాలయంలో, పెద ఉల్లగల్లులోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, మారెళ్లలోని శ్రీ హర దత్తక్షేత్ర దేవాలయంతో పాటు అన్ని గ్రామాల్లోని ఆలయాలలో పెద్ద ఎత్తున మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజారులైన పరాశరం నరసింహమూర్తి, దుర్భాకుల నాగేష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

వివాహ వేడుకల్లో ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు చావా సుబ్బయ్య కుమార్తె వివాహం గురువారం రాత్రి మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆవరణములో జరిగింది. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి దేవస్థానం చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, టీడీపీ నాయకులు కోటపాటి జనార్దన్, నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్, సీఎస్‌పురం ఉప సర్పంచి పాములపాటి నరసయ్య, టీడీపీ నాయకులు ఎన్‌సి మాలకొండయ్య, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పాలపర్తి నారాయణరావు, చావా సుబ్బయ్య, దనెంకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లలితాదేవి ఆలయంలో ఘనంగా వరలక్ష్మివ్రత పూజలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అయ్యలూరి వారిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ లలితాదేవి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మివ్రతం ఘనంగా నిర్వహించారు. మండల వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు గ్రామ ప్రజలు పాల్గొని పూజలు నిర్వహించారు.

ఘనంగా వరలక్ష్మి వ్రత పూజలు

మాజీమంత్రి శిద్దా నివాసానికి విచ్చేసిన ప్రముఖులు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : శ్రావణమాసం సందర్భంగా ఒంగోలులోని వారి నివాసంలో రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు శ్రీమతి లక్ష్మీ పద్మావతి, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు మన్యం సునీత ఆధ్వర్యంలో శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలు వైభవంగా నిర్వహించారు. వరలక్ష్మి వ్రతం పునస్కరించుకొని లక్ష్మీదేవిని శ్రీ వరలక్ష్మి దేవిగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. శ్రీమతి శిద్దా లక్ష్మి పద్మావతి ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారితో పాటు అష్టలక్ష్మీలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పీఠంపై ఆశీనులు చేసి విశేష పూలతో బంగారు, ఆభరణాల అలంకారంలో సాక్ష్యాత్తూ వరాలిచ్చే వరలక్ష్మి మాతగా భక్తులకు దర్శనం భాగ్యం కలిగించారు. వేద పండితులు నేలబోట్ల రామకృష్ణ శాస్త్రి, సుబ్రహ్మణ్యం శర్మ, హరి వెంకట కుమారా చార్యులు ఆధ్వర్యంలో శిద్దా రాఘవరావు లక్ష్మీ పద్మావతి దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, మన్యం సునీత, ప్రత్యేక పూజలు నిర్వహించి గణపతి పూజ,కలశ స్థాపన,అమ్మవారికి షోడ సోపచార, తోర బంధన పూజ, వరలక్ష్మి వ్రత కథ శ్రద్ధాశక్తులతో ఆలకించారు. శ్రీమతి పద్మావతి అమ్మవారికి పసుపు కుంకుమ, స్వర్ణ ఆభరణాలు, పట్టు చీర, కలువ పుష్పాలు సమర్పించారు. శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి దర్శనం చేసుకున్నారు. శ్రీమతి లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో శ్రీమతి రమాసుందరి మహిళా భక్తులతో కలిసి సామూహిక శ్రీ.లలితా సహస్రనామ పారాయణం, శ్రీదేవి ఖడ్గమాల భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ కాళహస్తికి చెందిన కుమారి యమున, కుమారి హారిక ఆలపించిన అమ్మవారి భక్తి పాటలతో శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అమ్మవారికి నైవేద్యం అనంతరం మంత్ర పుష్పం మంగళ నీరాజనాలు నిర్వహించిన అనంతరం శ్రీ వరలక్ష్మి వ్రతానికి విచ్చేసిన ముత్తైదువులకు శ్రీమతి శిద్దా లక్ష్మీ పద్మావతి వారి కోడలు శ్రీమతి శిద్దా శృతి, కుమార్తె మన్యం సునీత స్వయంగా అమ్మవారి తీర్థప్రసాదాలు,పసుపు కుంకుమ పండు తాంబూలంతో వాయినాలు ముత్తైదువులకు అందచేసారు. చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రం, శ్రీశైల దేవస్థానానికి చెందిన వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులకు, మన్యం సునీతలకు వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందచేశారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎమ్.ఎల్.ఏ,మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శ్రీమతి శచీదేవి, ఒంగోలు మేయర్ శ్రీమతి గంగాడ సుజాత, ప్రకాశం జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీమతి సుశీల, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ కార్తీక్, ఎమ్.శివ రామ్, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సూర్య కుమారి, సంకా కృష్ణమూర్తి దంపతులు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పెద్ద బాబు, శిద్దా హనుమంతరావు దంపతులు, శిద్దా సూర్య ప్రకాశరావు దంపతులు, శిద్దా హనుమంతరావు, శిద్దా వెంకట ప్రసాద్ దంపతులు, శిద్దా సాయిబాబు దంపతులు,శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా సురేష్ దంపతులు,,ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త చుండూరి శ్రీనివాసరావు, ఒంగోలు, చీమకుర్తి చెందిన వాసవి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నారాయణస్వామి సన్నిధిలో బైరెడ్డి, దారపనేని

విశాలాంధ్ర-పామూరు : ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీ మిట్టపాలెం నారాయణ స్వామి వారిని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిలు శనివారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం వలన సిరిసంపదలు సిద్ధిస్తాయని, ఆయురారోగ్యాలు లభిస్తాయని, పాప ఫలాలు తొలగిపోయి పుణ్యఫలాలకు మార్గం సుగమం అవుతుందని భక్తులకు అపారమైన నమ్మకం అని దారపనేని పేర్కొన్నారు. మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ చంద్ర మధుసూదన్ రావు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారి పట్టు వస్త్రం బహుకరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

సంగమేశ్వరం ప్రాజెక్టుపై వరికూటి సమాధానం చెప్పాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలో జనసేన పార్టీ అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో సంగమేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేయాలి అని ప్రజల నుండి సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది. జలయజ్ఞం కాదు జలదోపిడీ, సంగమేశ్వరం అంతా అవినీతి పాలకులమయం, ప్రభుత్వాలు మారినా నాయకులు మారినా కాంట్రాక్టర్లు మారినా సంవత్సరాలు గడిచినా సంగమేశ్వరం అడుగులు ముందుకు పడలేదు. పొన్నలూరు మండలంలో చెన్నిపాడు సమీపంలో సంగమేశ్వరం ప్రాజెక్టును పరిశీలించడం జరిగింది. 2009లో పోతుల చెంచయ్య రిజర్వాయర్ పేరుతో సంగమేశ్వరం ప్రాజెక్టుకు పాలేరు నదిలో 50.50కోట్లతో జలయజ్ఞంలో భాగంగా నిర్మాణం చేపట్టారని, దశాబ్దాలు దాటుతున్నా పూర్తి కావడం లేదని జనసేన నాయకులు కనపర్తి మనోజ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. 2009 నుండి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తరువాత టిడిపి ప్రభుత్వం కొండేపి నియోజకవర్గం ప్రజలకు శాశ్వతంగా త్రాగు మరియు సాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని మాటలు చెప్పారే కానీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నా పాలకులు లేరని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారో, వరికూటి అశోక్ బాబు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కూనపురెడ్డి హరిప్రసాద్, సోమిశెట్టి సుబ్బారావు గుప్తా, గట్టిబోయిన మల్లికార్జున యాదవ్, మాదాల చంద్ర ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలపడం జరిగింది. సుబ్రహ్మణ్యం నాయుడు, తిరుమలరెడ్డి, పిల్లిపోగు పీటర్ బాబు, పెయ్యల రవి, షేక్ మహబూబ్ బాషా, సుంకేశ్వరం శ్రీను, ఆంజనేయులు, నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేదు-సంక్షేమం లేదు

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆంధ్ర రాష్ట్రంలో పరిపాలిస్తున్న వైకాపాతో మహిళలకు రక్షణ లేదని-సంక్షేమం లేదని, రాష్ట్ర ప్రజలు చంద్రన్న పాలన కోసం ఎదురుచూస్తున్నారని మహిళా శక్తి కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మహిళా నాయకులన్నారు. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణంలోని 16వ వార్డులో మహాశక్తి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వార్డులో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే మహిళా సంక్షేమ పథకాలను వివరించారు. మజగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటినప్పటికీ మహిళలకు సంక్షేమం జరగక పోగా, రాష్ట్రంలోని మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, వైసీపీ అసమర్ధ పాలనలో మహిళల పై దాడులు జరుగుతుంటే ఈ ముఖ్యమంత్రి చోద్యం చూస్తున్నాడని, మహిళల రక్షణ కోసం అంటూ ఆర్భాటంగా ప్రవేశపెట్టిన దిశా చట్టం ఎక్కడ ఉందో,ఎక్కడ అమలు చేస్తున్నారో, ఈ ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్ రెడ్డి కృషితో అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని, గుండ్లమోటు ద్వారా ఇంటింటికి త్రాగునీరు, పేదలకు టిడ్కో గృహాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనేక మందికి ఆర్థికసాయం అందించారని ప్రజలకు ఏ కష్టం వచ్చిన మన గిద్దలూరు లోనే స్థానికంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాడని మహిళలు, గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు రాబోవు ఎన్నికల్లో మన ప్రాంతంలో స్థానికంగా నివాసం ఉండే అశోక్ రెడ్డిని గెలిపించుకొని మన సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. మహిళా నేతలు చిటికెన లలిత,కోటేశ్వరమ్మ, రవణమ్మ, ఆయేషా, హసీనా, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ పెద్ద మస్తాన్, పార్లమెంట్ నాయకులు గోపారపు గోపాల్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, మైనార్టీ అధ్యక్షులు షేక్ అహమ్మద్ బాషా,కాపు నాయకులు బొజ్జా రంగనాథ్, గిద్దలూరు మధు, దూదేకుల దస్తగిరి, బొర్రా రాఘవేంద్ర యాదవ్, సొంటం కళ్యాణ్ రెడ్డి, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

'కిట్స్'లో ర్యాగింగ్ నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం రోజున ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాం డెంట్ డాక్టర్ అన్నా కృష్ణ చైతన్య అధ్యక్షత వహించారు. కృష్ణ చైతన్య మాట్లాడుతూ ర్యాగింగ్ అనే భూతాన్ని మన కళాశాల నుంచి తరిమికొట్టాలని, మన కళాశాలకు వచ్చే విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, ముఖ్యంగా సీనియర్ విద్యార్థిని విద్యార్థులు జూనియర్ విద్యార్థిని విద్యార్థులను మీ బ్రదర్ అండ్ సిస్టర్‌గా చూసుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఎటువంటి ర్యాగింగ్ లేదని మా విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణలో చదువుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రైనింగ్ ఐపీఎస్ ఆఫీసర్ సురానా అంకిత మహావీర్ మాట్లాడుతూ విద్యాసంస్థలలో జూనియర్ విద్యార్థులపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థిని విద్యార్థులు మొదటగా కళాశాలకు చదువుకోవడానికి వస్తున్నామనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. సరదాలకు వెళ్లి, కష్టాలను కొని తెచ్చుకోవద్దని, మీ తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి పైకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, సీఐ ఎం.భీమా నాయక్, కళాశాల ఏవో బి ప్రభాకర్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పీవీ అనిల్ కుమార్, కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ చైర్మన్ పి రామ్మోహన్, వివిధ విభాగపు అధిపతులు డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, బి రాజు, పెద్దారవీడు ఎస్సై పులి రాజేష్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పేరాయపాలెం హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదు

విశాలాంధ్ర-అద్దంకి : పేరాయపాలెం హత్య కేసులో ఒంగోలు 8వ ఎడిజె కోర్టు న్యాయమూర్తి శుక్రవారం సంచలన తీర్పు ఇచ్చినట్లు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. అద్దంకి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులోని నిందితులలో నలుగురికి జీవిత ఖైదు, ఆరుగురికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించినట్లు ఎస్పీ తెలిపారు. శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా ఎస్పీ వకుల్ జిందాల్ కేసు వివరాలను వెల్లడించారు. 2009 సంవత్సరం ఏప్రిల్ నెల 23న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భముగా అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరాయపాలెం గ్రామంలో ఎన్నికలలో ఓటు వేసే విషయంలో జరిగిన గొడవలో గ్రామానికి చెందిన చెన్నుపాటి రమేష్ (30) అనే వ్యక్తిని ప్రత్యర్థి పార్టీకి చెందిన పది మంది వ్యక్తులు మూకుమ్మడిగా రాడ్లు, రోకలి బండ్లతో దాడిచేసి కొట్టగా తలకు, ఇతర శరీర భాగాలకు బలమైన దెబ్బలు తగిలి రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మద్రిపూడి ఏడుకొండలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అద్దంకి పోలీస్ స్టేషన్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులపై మోపబడిన నేరాన్ని తగిన సాక్షాధారాలతో నిరూపించగా శుక్రవారం ఒంగోలు 8వ ఎడిజె కోర్టు న్యాయమూర్తి అమ్మన రాజా మొత్తం 10మంది నింది తులలో జాగర్లమూడి సత్యన్నారాయణ, జాగర్లమూడి శ్రీనివాసరావు, జాగర్లమూడి నాగేశ్వరరావు, మన్నం రామాంజనేయులులకు జీవిత ఖైదు, 5వేలు జరిమానా, మిగిలిన ఆరుగురికి మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, 1000 రూపాయలు జరిమానా విధించారు. నిందితులపై మోపబడిన నేరంను తగిన సాక్షాధారాలతో కోర్టులో రుజువుచేసి జైలు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకున్నామని ఎస్పీ తెలిపారు. నవ్య దశలో దర్యాప్తు జరిపిన అప్పటి దర్శి డిఎస్పీ షేక్ నజీర్ అహ్మద్, అప్పటి అద్దంకి సీఐ రాంబాబు,ప్రస్తుత పోలీస్ అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని అభినందిస్తున్నట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.

ఓటమి భయంతోనే టీడీపీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపు

విశాలాంధ్ర-అద్దంకి : జగన్‌రెడ్డికి ఓటమి భయంతోనే టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.శుక్రవారం మండలంలోని మైలవరం గ్రామంలో ఓకార్యక్రమానికి ఎమ్మెల్యే రవికుమార్ హాజరయ్యారు. స్థానిక నేతలు పలువురు తెదేపా సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపిలో ఓట్ల దొంగలున్నారని. ఆదొంగలు ఎప్పుడైనా మీఓట్లు కొట్టేయవచ్చని ప్రజలు ఎప్పటికప్పుడు వారి ఓటును సరిచూసు కోవాలన్నారు.

ప్రజాప్రయోజనాల కోసం పనిచేయాలి

ఎంపీ విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర - వేమూరు : ప్రజా ప్రయోజనాలు, సంక్షేమమే లక్ష్యంగా వాలంటీర్లు, గృహసారధులు, జగనన్న సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలని వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, దక్షిణకోస్తా జిల్లాల పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. చుండూరు మండల గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లలతో శుక్రవారం వలివేరు గ్రామంలో జరిగిన సమీక్ష సమావేశంలో విజయ సాయిరెడ్డి పాల్గొన్నారు. వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు నుండి సలహాలు, సూచనలను స్వీకరించారు. క్షేత్ర స్థాయిలో లేవనెత్తిన పలు అంశాలకు ఆయన సమా ధానాలు ఇచ్చారు. గృహసారథులకు ఇన్సూరెన్స్‌తో పాటుగా ఏ విధంగా న్యాయం చెయాలి అన్న పార్టీ దృష్టికి తీసుకెళ్తానాని ఆయన చెప్పారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిది ప్రజా ప్రభుత్వమని, బడుగు బలహీన వర్గాలతో పాటు, అగ్రవర్ణాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని చెప్పారు. ఈ రాష్ట్రంలో 87 శాతం పైగా గృహాలు ప్రభుత్వం నుంచి ఏదో ఒక రూపంలో లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. అభివృద్ధి పథకాల విషయంలో ఎక్కడా వెనకడుగు వేయకుండా అమలు చేస్తుందని చెప్పారు. ఈ ప్రభుత్వం మహిళలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందుందని చెప్పారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వైయస్సార్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిందని, మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రైవేట్ మెంబర్ బిల్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిందని చెప్పారు.. నియోజకవర్గ, మండల స్థాయిలోనే కాకుండా గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. వాలంటీర్లు, గృహ సారధులు కన్వీనర్లు ప్రజా ప్రయోజనాలు, సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని మూడు వ్యవస్థలు సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ మూడు వ్యవస్థల మధ్య సమన్వయ లోపం ఉంటే ప్రజలకు అనుకున్న రీతిలో సంక్షేమం అందడంలో సమస్యలు వచ్చే అవకాశా లున్నాయన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి అన్ని విధాలుగాపై మూడు వ్యవస్థలు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో ఏదైనా సమస్య ఉంటే స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మెరుగు నాగార్జున స్థానిక జిల్లా అధ్యక్షుడు ఎంపీ మోపిదేవి వెంకటరమణ లేదా నా దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. బాపట్ల వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు, ఎంపి మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎవరి మీద వివక్షత చూపకుండా అందరికీ, అన్ని పార్టీల వారికి సంక్షేమ పథకాలను అందిస్తుందని చెప్పారు. సాంకేతిక కారణా లతో ఒకరిద్దరికి సంక్షేమ పథకాలు ఆగటమే కానీ ఏ ఒక్కరిని విస్మరించకుండా సంక్షేమ పథకాలు అందిస్తుందని వెల్లడించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలు అమలుకు సిద్ధమవుతున్నాయన్నారు.

ముంచుకొస్తున్న సీజనల్ ముప్పు

సీజనల్ వ్యాధులకు కారణం అపరిశుభ్రతే

విశాలాంధ్ర-పీసీపల్లి : సీజనల్ వ్యాధుల ముప్పు ముంచుకొస్తోంది. వర్షాకాలం రోగులకు అనుకూల సమయం ప్రధానంగా పారిశుద్ధ్య నిర్వహణ పరిసరాల పరిశుభ్రతతో పాటు కలుషిత నీటితో రోగాలు వస్తూ ఉంటాయి. పారిశుద్ధ్యం వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై అంతంత మాత్రమే అవగాహన లేకపోవడం వలన మండల ంలో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉంది ప్రతి ఏడాది జూన్ నెల నుండి సెప్టెంబర్ నెల వరకు ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. వాతావరణంలో మార్పులు ఉష్ణోగ్రతలు పెరగడంతో వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. ఈ సీజనల్ వ్యాధులు తోడైతే పరిస్థితి తీవ్రంగా మారే అవకాశం ఉంది ఈ నేపథ్యంలోనే అధికార యంత్రాంగం సీజనల్ వ్యాధులు నివారణకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటుంది.

అధ్వానంగా పారిశుద్ధ్య నిర్వహణ

కాగా మండల కేంద్రంతో పాటు జిల్లాలో చాలా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా తయారైంది చెత్త చెదారం పేరుకుపోయి కొన్నిచోట్ల మురుగు కాలువలలో దుర్గంధం వెదజల్లుతూ ఉన్నాయి. దోమలు వ్యాప్తి చెంది చికెన్ గున్యా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ డయేరియా వాంతులు విరేచనాలతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది.

సీజనల్ వ్యాధులకు కారణం అపరిశుభ్రతే

సీజనల్ వ్యాధులు ప్రబలడానికి ఎక్కువగా అపరిశుభ్రత కలుషిత నీరే కారణంగా చెప్పొచ్చు. వ్యాధులను అరికట్టేందుకు పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పడం తోపాటు దోమల వ్యాప్తి నివారణకు క్లోరినేషన్ ఫాగింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది మండలంలోని పలు గ్రామాల్లో అస్తవ్యస్త డ్రైనేజీ లతో అపరిశుభ్ర వాతావరణంలో దోమలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులతో పాటు జ్వర పీడితులు సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. గత ఏడాది విష జ్వరాల బారిన పడిన ప్రజలు అల్లాడిన విషయం తెలిసిందే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ వర్షాకాలం నేపథ్యంలో అధికారులు మండల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మండలంలో వర్షాలు కురిస్తే వ్యాధులు సీజనల్ వ్యాధులు చుట్టుముట్టే అవకాశం ఉంది వర్షాలకు వాతావరణ పరిస్థితుల మార్పుతో జలుబు దగ్గు జ్వరం వంటి వ్యాధులు వైరస్ వ్యాప్తికి మరింత అవకాశం ఉంటుంది దీర్ఘకాలిక రోగులు పిల్లలు వృద్ధులు శ్వాసకోశ వ్యాధులు సంబంధించిన వారు మరింత ప్రమాదం బారినపడే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

పెరిగిపోతున్న హృద్రోగులు

- ఊబకాయం హై బీపీ కలవారికి గుండె జబ్బులు ఎక్కువగా వచ్చే అవకాశం
- ముందస్తుగా గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

విశాలాంధ్ర-పీసీపల్లి : గుండె సంబంధిత రోగుల సంఖ్య నానాటికి పెరిగిపోతుంది ఇందులో యువతే ఎక్కువగా ఉండటం మరో దారుణమైన విషయం గతంలో 50 ఏళ్లు దాటిన తర్వాతనే గుండె నొప్పి గురించి ఆలోచించేవారు. కానీ ఇప్పటి పరిస్థితుల్లో కేవలం 20 దాటిన వారిలోనూ ఇది సాధ్యంగా కనిపిస్తుంది. జన్యు లోపాల వలన చిన్నారుల్లోనూ గుండె జబ్బులు పెరుగుతున్నాయి. నానాటికి హృదయ రోగుల సంఖ్య ఎక్కువగా పెరిగిపోతుండటం శారీరక శ్రమకు దూరమవుతుండడం వలన ఊబకాయం మధుమేహం హై బీపీ వంటి జబ్బులు ఏర్పడి అవి గుండెపోటుకు దారితీస్తున్నాయి పొగ త్రాగడం ఫాస్ట్ ఫుడ్స్ ఎక్కువగా తినడం చిరుతిండ్లు వలన గుండెపోటు రావడానికి అదనపు కారణాలుగా చెప్పవచ్చు వాటిని గుర్తించకపోతే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడం కష్టమే ఎందుకంటే ఇది మిగిలిన రోగాల వలెకాదు తీవ్ర రూపం దాల్చిన తర్వాతనే బయటపడుతుంది కాబట్టి ఆ పరిస్థితులలో బయటపడటానికి అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి అందుకే గుండె జబ్బులను ముందుగానే పసిగట్టాలి.

ముందే తెలుసుకునేందుకు విశాలాంధ్ర అందిస్తున్న కొన్ని సూచనలు సలహాలు

గుండెకు రక్తం అందించే రక్తనాళాల లోపల గోడలకు కొవ్వు పేరుకుపోయి రక్త ప్రసరణ తగ్గుతుంది. అందువలన గుండె కండరానికి రక్తం సరఫరా తగ్గి నొప్పి మొదలవుతుంది. గుండె అసౌకర్యంగా ఉండి నొప్పి క్రమేపీ ఎడమ చేతికి కొన్నిసార్లు కుడి చేతికి గొంతు దవడలు నడుము ఇలా అన్ని భాగాలకు వర్తిస్తుంది. వాంతులతో లేదా వాంతి కాకుండా అకస్మాత్తుగా తలనొప్పి వస్తుంది ఉన్నట్టుండి ముఖంలో నీరసంగా కనిపించడం కాళ్లు చేతులలో ముఖ్యంగా చాతికి పక్క భాగాన అప్పటికప్పుడే నొప్పిగాను నీరసంగాను అనిపిస్తుంది శ్వాస పీల్చడానికి కష్టమై ఉన్నట్టుండి ఒక్కసారిగా అయోమయానికి గురవుతారు. మాట్లాడడంలో తికమక పడడం అర్థం చేసుకోవడంలోనూ చిన్నచిన్న విషయాలకు అయోమయంగా పడటం ఉన్నట్టుండి కళ్ళతో చూడలేక పోవటం శరీరమంతా చెమటలు పట్టడం జరుగుతుంది. ఒక్కోసారి నడవడానికి ఇబ్బంది పడుతూ భరించలేని నీరసంగా అనిపిస్తుంది. నడిచే సమయంలో తూలుతున్నట్లు అనిపించడం ఇవన్నీ గుండె నొప్పికి ముందు వచ్చే సంకేతాలే ఎవరికైనా గుండె నొప్పి వచ్చినప్పుడు మొదటి మూడు గంటల సమయం చాలా కీలకం అందుకే వెంటనే దగ్గరలో ఉన్న వైద్యుడు దగ్గరికి తీసుకుని గుండె లయని పరిశీలించుకోవాలి అలా కాకుండా అశ్రద్ధ నిర్లక్ష్యం ప్రదర్శించిన ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది.

ప్రాథమిక చికిత్స : మీకు ఎవరు పక్కన లేని ఒంటరి సమయంలో గుండెపోటు సోకిన స్పృహ కోల్పోయిన అధైర్య పడకండి పదేపదే గట్టిగా దగ్గుతూ తమకు తామే సాయం చేసుకుని రక్షించుకోవచ్చు దగ్గు కూడా గొంతు లోపల నుంచి వచ్చే విధంగా కాస్తంత ఎక్కువగా దగ్గుతూ ప్రతిసారి బాగా ఊపిరి పీల్చుకుంటుండాలి ఇలా ప్రతిసారి ఎక్కువగా దగ్గటం వలన ప్రతి రెండు సెకండ్లకు ఓసారి మార్చి మార్చి ఊపిరి తీసుకుంటూ ఉండటం వలన కొంతమేర గుండెపోటును నివారించవచ్చు. గట్టిగా తీసుకున్న ఊపిరి ఆక్సిజన్‌ను ఊపిరితిత్తులకు చేరవేస్తుంది. గట్టిగా దగ్గే దగ్గు కదలికల వలన గుండెను నొక్కినట్లు రక్తప్రసవన సాఫీగా సాగుతుంది. ఒత్తిడి లేకుండా గుండె తిరిగి యథా స్థితిలో పనిచేసేందుకు దోహదపడుతుంది ఈవిషయాన్ని వీలైనంత ఎక్కువగా వారికి చెప్పి వారి ప్రాణాలను కాపాడటం మనందరి బాధ్యత.